# పెరుగుదల పరిమాణాత్మకం .. వికాసం గుణాత్మకం

- శాస్త్రీయంగా ఫలదీకరణం చెందిన ఒక కణం నుంచి మానవ జీవక్రియ ప్రారంభమవుతుంది. శిశువుగా జన్మించి వయోజనుడిగా ఎదిగి వార్థక్యంతో అంతిమ దశకు చేరుకొని శైథిల్యం చెందే వరకు జరిగే ప్రక్రియనే పెరుగుదల, వికాసం, పరిపక్వతలుగా భావిస్తాం.
- మనో విజ్ఞాన శాస్త్రంలో ప్రతీ అంశాన్ని ప్రవర్తన రూపంలోనే అధ్యయనం చేస్తారు.

### ప్రవర్తన అంటే

- ఒక వ్యక్తి చర్యలే ఆ వ్యక్తి ప్రవర్తన.
- ఒక జీవిలోని అనేక రకాల సమస్త కార్యక్రమాల సముదాయం.
- ఒక జీవిలోని అనేక నిర్దిష్ట మైన ప్రతిస్పందనల సముదాయం.
- వ్యక్తి ప్రవర్తనను ప్రభావితం చేసే ముఖ్య అంశాలు 3 అవి

1) **పెరుగుదల :** వ్యక్తి శారీరక అవయవాల్లో వచ్చే మార్పు
2) **వికాసం :** వ్యక్తి మానసిక అంశాల్లో వచ్చే మార్పు
3) **పరిపక్వత / పరిణతి :** వ్యక్తికి పుట్టుకతో వచ్చిన సామార్థ్యాల్లో వచ్చే మార్పు.

- జీవుల శారీరక అవయవాలకు సంబంధించి ఆకారంలో కానీ నిర్మాణంలో కానీ సంభవించే ఒక పరిమాణత్మక/ గుణాత్మక మార్పును పెరుగుదల అంటారు.
- పెరుగుదల ముఖ్యంగా 2 రకాలు అవి

1) **బహిర్గత పెరుగుదల :** వ్యక్తి పొడవు, బరువు ముఖ కవళికల్లో మార్పులు
2) **అంతర్గత పెరుగుదల :** వ్యక్తి నాడీ వ్యవస్థలో గ్రంథుల్లో వచ్చే మార్పులు

- పెరుగుదల వ్యక్తి వికాసాన్ని నిర్ణయించి పునాదిని వేస్తుంది.
- పెరుగుదలను కచ్చితంగా కొలవవచ్చు. ఇది జీవితాంతం కొనసాగదు. ఒక దశలో ఒక వయస్సు దగ్గర ఆగిపోతుంది.
- పెరుగుదల అనే పదాన్ని శారీరక మార్పులకు మాత్రమే వాడతారు.

**ఉదా:** ఒక వ్యక్తి ఎత్తు, బరువు పెరగడం, గుండె పరిమాణం వృద్ధి చెందడం మొదలైనవి.

- జీవిలో కలిగే పరిమాణాత్మక/ గణాత్మక మార్పులతోపాటు గుణాత్మక మార్పులను అభివృద్ధి/ వికాసం అంటారు.
- ఇక్కడ గుణాత్మక మార్పు అంటే వ్యక్తి ప్రజ్ఞ సామార్థ్యాలు, సృజనాత్మకత, మూర్తిమత్వం, శీలనిర్మాణం, విధుల్లో సమర్థత, క్లిష్టత, నైపుణ్యాలు మొదలైన మానసిక అంశాల్లో వచ్చే మార్పులు.
- పైన పేర్కొన్న అంశాలు మానసిక ఉద్వేగ, సాంఘిక, నైతిక సంజ్ఞానాత్మక అంశాలకు చెంది ఉంటాయి.
- వికాసం తల్లి గర్భంలోని పిండ దశ నుంచి జీవితాంతం వరకు కొనసాగుతుంది.

### నిర్వచనాలు

- వికాసమంటే ఆకారాలను ప్రకార్యాలను సమైక్యం చేసి, విశదపరిచే క్లిష్ట ప్రక్రియ – అండర్‌సన్
- వికాసం పరిమాణాత్మక/ గణాత్మక, గుణాత్మక మార్పులను సూచిస్తుంది – ఎలిజబెత్ హర్లాక్
- వికాసం అనేది ఒక వ్యక్తి సంరచన, ఆలోచన, ప్రవర్తనలో మార్పులు రావడం, ఇది జీవ సంబంధిత, పరిసరాల ప్రభావం వల్ల సంభవిస్తుంది. – క్రైగ్
- క్రమ బద్ధమైన, పొందికైన, పురోగమన మార్పులను వికాసం అని నిర్వచించారు.
- క్రమ బద్ధమైన, పొందికైన పదాలు వ్యక్తిలో జరిగిన, జరిగే, జరగబోయే మార్పుల మధ్య ఖచ్చితమైన సంబంధం ఉంటుందని సూచిస్తాయి.

### పెరుగుదల, వికాసం మధ్యగల సంబంధం

- పెరుగుదల వికాసం అనే పదాలను పర్యాయ పదాలుగా ఉపయోగిస్తారు. వాస్తవంలో ఇవి రెండూ భిన్నమైనవి. రెండూ విడదీయరానివి. ఎందుకంటే ఒకటి లేకుండా రెండోది లేదు.
- పెరుగుదల, వికాసాలు ఏక కాలంలో సాగుతూ ఒకదానిపై ఒకటి ఆధారపడతాయి.
- పెరుగుదల కంటే వికాసం విస్తృతమైనది. పెరుగుదల వికాసంలో ఒక భాగం మాత్రమే.
- పెరుగుదల తెచ్చిన గణాత్మక మార్పుల వల్ల వికాసం జరిగి, ఆ వికాసం గుణాత్మక మార్పులకు దారితీస్తుంది.

**ఉదా:** శిశువులో మెదడు పెరగడం వల్ల వ్యక్తి నేర్చుకొనే సామర్థ్యాన్ని గుర్తుంచుకొనే సామర్థ్యాన్ని వివేచన చేయగలిగే సామర్థ్యాన్ని పొందుతాడు.

### పరిపక్వత పరిణతి

- వ్యక్తికి పుట్టుకతో వచ్చే సహజాతాలు / సహజ సామర్థ్యాలు వయస్సుతోపాటు అభివృద్ధి చెందడమే పరిపక్వత.
- అనువంశికంగా వచ్చిన శారీరక, మానసిక లక్షణాంశాల సహజ అభివృద్ధే పరిపక్వత.
- పరిపక్వత అంటే జన్యు పటిష్టాన్ని తెలుపుతుంది. ఇది ముందుగా నిర్ణయించిన ప్రణాళిక మార్పుల్లో జరుగుతుంది. —క్రైగ్

**ఉదా:** శిశువు ఒక వయస్సుకు రాగానే పాకడం, నిలబడటం, నడవడం, పరిగెత్తడం చేస్తాడు.

- పరిపక్వత అనేది జన్యు ప్రభావాల సంకలనం. స్వీయ పరిమితితో కూడిన జీవిత వలయంలో ఇది కార్యక్రమయుతంగా పనిచేస్తుంది. – గెస్సెల్
- పరిసరాల్లో ఎన్ని మార్పులు వచ్చినప్పటికీ ఒక క్రమ పద్ధతిలో జరిగే అభివృద్ధే పరిపక్వత —మెకెన్‌లీ

**పరిపక్వత లక్షణాలు**

1) జైవికమైనది
2) శిక్షణ అవసరం లేని అంతర్గత ప్రక్రియ
3) బాహ్య కారకాలతో సంబంధం లేనిది
4) అభ్యసన ప్రమేయం లేకుండా జరిగే ప్రక్రియ
5) స్వీయ ప్రక్రియే కానీ ఆర్జిత ప్రక్రియ కాదు
6) జీవి పెరుగుదల, వికాసాలకు ప్రాథమిక కారణం

- శిశువు పరిణతి ఫలితంగా ఇప్పటి వరకు చేయలేని పనిని ఇప్పుడు చేయగలుగుతాడు.

**ఉదా:** పుట్టినపుడు తల నిలపలేని శిశువు 4 నెలల వయస్సులో ఎలాంటి శిక్షణ లేకుండా తలను నిలపగలుగుతాడు.

- పరిపక్వతలో రెండు ప్రక్రియలుంటాయి. అవి 1) పెరుగుదల 2) వికాసం
- సాధారణంగా ఈ రెండు ప్రక్రియలు ఒకటిగా సంభవిస్తాయి.
- వ్యక్తి వికాసంలో పరిపక్వత ప్రముఖ పాత్ర పోషిస్తుంది. శిశువు పరిపూర్ణ వికాసానికి పరిపక్వత, అభ్యసనం రెండూ అత్యంత అవసరం.
- ఈ రెండు ఒకదాన్ని ఒకటి అనుసరిస్తాయి. పరిపక్వత లేనిదే అభ్యసనం జరగదు.
- వికాసం లాగానే పరిపక్వత కూడా గుణాత్మక ప్రక్రియ
- పెరుగుదల, పరిపక్వత అనేవి అనువంశికత / జన్యుసంబంధమైన అంశాలు
- వికాసం అనేది అనువంశికత, పరిసర సంబంధం అంశం.

1) కాళ్లు చేతులు గుండె ఎదగడం —పెరుగుదల
2) చదవడం, రాయడం, ఈదటం, ఆడటం —వికాసం
3) పాకటం, నిలబడటం, నడవటం, పరిగెత్తడం –పరిపక్వత

### వికాస నియమం

- వికాసం క్రమానుగతమైనది/ కచ్చితమైన నమూనాను అనుసరిస్తుంది
- వికాసంలో వైయక్తిక భేదాలు ఉంటాయి.



**వికాసాన్ని ప్రభావితం చేసే కారకాలు**

| ఎ) జైవిక కారకాలు | బి) మనోవైజ్ఞానిక కారకాలు | సి) సాంఘిక కారకాలు | డి) ఉద్వేగ కారకాలు |
|---|---|---|---|
| 1) అనువంశికత (జన్యువులు) | 1) మానసిక సామర్థ్యాలు | 1) కుటుంబం | 1) శారీరక ఆరోగ్య అభివృద్ధి |
| 2) పరిపక్వత / పరిణితి | 2) అభద్రతా భావం | 2) పాఠశాల | 2) ప్రజ్ఞ |
| 3) గ్రంథులు | 3) న్యూనతా భావం | 3) సమాజం | 3) కుటుంబ సంబంధాలు |
| 4) నాడీవ్యవస్థ | 4) తిరస్కరణ | 4) ప్రసార మాధ్యమాలు | 4) పాఠశాల వాతావరణం |
| 5) అంగవైకల్యం | 5) మానసిక ఒత్తిడి | | 5) ఉపాధ్యాయుల ప్రవర్తన |
| 6) వ్యాధులు మొదలైనవి | 6) అతి జాగ్రత్త | | 6) సామాజిక అభివృద్ధి |
| | | | 7) తోటి విద్యార్థులతో సంబంధాలు |
| | | | 8) చుట్టుపక్కల పరిస్థితులు |

- వికాసం సులభ అంశాల నుంచి జఠిల అంశాలకు సాధారణ అంశాల నుంచి నిర్దిష్ట అంశాలకు సంభవిస్తుంది.
- వికాసం అన్ని దశల్లో ఒకే విధంగా ఉండదు/ అసమాన వికాస సూత్రం.

**వ్యక్తి వికాసాన్ని ప్రభావితం చేసే కారకాల్లో అతి ముఖ్యమైనవి**

1) అను వంశికత (Heredity)
2) పరిసరాలు (Environment)

### అను వంశికత

- వ్యక్తి సహజంగా తన పూర్వీకుల నుంచి వారసత్వంగా లక్షణాలు పొందడమే అనువంశికత.
- ఇక్కడ లక్షణాలు అంటే తల్లిదండ్రులు లేదా పూర్వీకుల ఎత్తు, బరువు, శారీరక దారుఢ్యం, జుట్టు, కళ్లు, చర్మం, రంగు, ప్రజ్ఞ, సామర్థ్యాలు, సహజాతాలు మొదలైనవి పిల్లలకు రావడం.
- 'అనువంశికత తల్లిదండ్రుల నుంచి ఇతర పూర్వీకుల నుంచి లేదా జాతి నుంచి సంక్రమించే రూపాలు, భౌతిక లక్షణాలు, సామర్థ్యాలు' —డగ్లస్& హాల్లెండ్
- అను వంశికతా విధానం:
- మానవ జీవితానికి ప్రారంభ కణం —సంయుక్త బీజం (జైగోట్)
- ఈ కేంద్రకంలో దారపు పోగుల వంటి నిర్మాణాలు —క్రోమోజోమ్స్
- క్రోమోజోమ్స్ మీద ఉండే సన్నని పూసల వంటి నిర్మాణాలు - జన్యువులు
- ఈ జన్యువులో ఉండే అనువంశికతా పదార్థం —డీఎన్ఏ (డీ ఆక్సీరైబో న్యూక్లిక్ యాసిడ్)
- జన్యువుల నిర్మాణం డీఎన్ఏ, ఆర్ఎన్ఏ వల్ల నిర్ణయించబడుతుంది.
- వారసత్వం సంక్రమణకు మూలకారణం డీఎన్ఏ. తల్లిదండ్రుల నుంచి లక్షణాలు పిల్లలకు చేరవేయడంలో ఆర్ఎన్ఏ, డీఎన్ఏకు సహాయ పడుతుంది.

### అనువంశికత నియమాలు

1) **సారూప్య/పోలిక నియమం :** తల్లిదండ్రుల లక్షణాలు తమ పిల్లలకు యధాతథంగా రావడమే సారూప్య నియమం.
2) **వైవిధ్య నియమం:** తల్లిదండ్రుల లక్షణాలకు భిన్నమైన లక్షణాలు గల శిశువులు జన్మించడమే వైవిధ్య నియమం.
3) **ప్రతిగమన తిరోగమన నియమం :** రక్తసంబంధీకులు, మేనరిక వివాహాల వల్ల జన్యువుల తరుగుదలతో, తల్లిదండ్రులకు పూర్తి భిన్నమైన లక్షణాలు గల శిశువులు జన్మించడమే ప్రతిగమన నియమం.

### పరిసరాలు

- వ్యక్తి జీవితం ప్రారంభమైన నాటి నుంచి అతనిపై ప్రభావం చూపే ప్రతి బాహ్యాకారకం పరిసరంలా పరిగణిస్తారు.
- జన్యువు కాకుండా వ్యక్తిని ప్రభావితం చేసే ప్రతి విషయం పరిసరం – బోరింగ్, లాంగ్‌ఫీల్డ్, వెల్డ్
- **జనన పూర్వ పరిసరం:** శిశువు గర్భంలో ఉన్నప్పుడు లభించే పరిసరం
- **జననాంతర పరిసరం:** శిశువు పుట్టిన తర్వాత పెరుగుదలకు అవసరమైన కారకాలన్నింటినీ జననాంతర పరిసరం అంటారు. ఇవి మూడు రకాలు

1) భౌతిక పరిసరాలు :– గాలి, నీరు, వాతావరణం
2) జైవిక పరిసరాలు: మనిషికి ఆహారాన్ని అందించే మొక్కలు, జంతువులు
3) సామాజిక పరిసరాలు కుటుంబం, పాఠశాల, సముదాయం, ఆర్థిక, మానసిక సాంస్కృతిక అంశాలు, అలవాట్లు, వైఖరులు.

- వ్యక్తి వికాసంపై పరిసరాల ప్రభావం – పరిశోధనలు:
- **డబ్ల్యూసీ బాగ్లే :** పాఠశాల వసతులకు, వ్యక్తుల వికాసానికి సహసంబంధ గుణకం వుంటుందని 'Educational Determinisam' అనే గ్రంథంలో తెలిపారు.
- **గోర్డన్:** పడవ నడిపే పిల్లల పైన, జిప్సీ పిల్లలపైన పరిశోధన చేశారు.
- **న్యూమన్, ఫ్రీమన్, హాల్జింగర్:** మిల్డ్రెడ్, రూత్ అనే సమరూప (19 జతలు) కవలలపై పరిశోధన చేశారు.
- స్కోడక్ పెంపుడు శిశువులు(ప్రజ్ఞాలబ్ధి 116), అసలు తల్లుల (ప్రజ్ఞా లబ్ధి) 87.7 లపై పరిశోధన చేశారు.
- **జె.బి. వాట్సన్:** నాకు 12 మంది నవజాత శిశువులను ఇస్తే వారిని డాక్టర్లుగా, లాయర్లుగా, ఇంజినీర్లుగా, ఉపాధ్యాయులుగా, దొంగలుగా, మతాధికారులుగా తయారు చేస్తానని అన్నారు.
- అనువంశికత, పరిసరాలు అనేవి ఒక నాణేనికి ఇరువైపులా ఉండే బొమ్మ, బొరుసు లాంటివి.
- అనువంశికత+ పరిసరం= వ్యక్తి మూర్తిమత్వం, అనువంశికత x పరిసరం= వికాసం
- అనువంశికత పరిసరాలు రెండూ పరస్పర ఆధారాలు, అవిభాజ్యాలు.

శివపల్లి
సైకాలజీ ఫ్యాకల్టీ
టీఎస్, ఏపీ
ఏకేఆర్ స్టడీ సర్కిల్



విద్య, ఉద్యోగ సమాచారం

### ఇంజినీర్లు

**న్యూఢిల్లీలోని హిందుస్థాన్ ఉర్వరక్ అండ్ రసాయన్ లిమిటెడ్‌లో కాంట్రాక్ట్/రెగ్యులర్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం సబ్జెక్టుల సంఖ్య: 80
- పోస్టులు: మేనేజర్, ఇంజినీర్, ఆఫీసర్, అసిస్టెంట్ మేనేజర్ తదితరాలు
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: మే 20
- వెబ్‌సైట్: https://jobs.hurl.net.in

### ఇఫ్లూలో..

**హైదరాబాద్‌లోని ఇంగ్లిష్ అండ్ ఫారిన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీ (ఇఫ్లూ)లో పీజీ సర్టిఫికెట్ కోర్సులో ప్రవేశానికి ప్రకటన విడుదలైంది.**

- కోర్సు: పోస్ట్ గ్రాడ్యుయేట్ సర్టిఫికెట్ ఇన్ టీచింగ్ ఆఫ్ ఇంగ్లిష్ (పీజీసీటీఈ)
- కోర్సు కాలవ్యవధి: ఏడాది
- దరఖాస్తు: ఆఫ్‌లైన్‌లో
- చివరితేదీ: మే 10
- వెబ్‌సైట్: https://www.efluniversity.ac.in

### సీఎంఎస్ఎస్‌లో..

**న్యూఢిల్లీలోని సెంట్రల్ మెడికల్ సర్వీసెస్ సొసైటీ (సీఎంఎస్ఎస్)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 15
- దరఖాస్తు: వెబ్‌సైట్‌లో
- చివరితేదీ: మే 20
- వెబ్‌సైట్: https://cmss.gov.in

### ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

- గ్రూప్స్: కరెంట్ అఫైర్స్, టెట్: సైకాలజీ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# 'తెలంగాణ ప్రాంతీయ కమిటీ' మొదటి వైస్ చైర్మన్?

**తెలంగాణ ఉద్యమం – చరిత్ర సంస్కృతి –2**

ఏప్రిల్ 23 తరువాయి




**16. కింది సంస్థలు, వాటిని స్థాపించిన వారితో జతపరచండి.**

| సంస్థలు | స్థాపకులు |
|---|---|
| ఎ. తెలంగాణ ఎన్‌జీవో | 1. ఆకుల భూమయ్య |
| బి. తెలంగాణ స్టడీ సర్కిల్ | 2. ఆలె నరేంద్ర |
| సి. తెలంగాణ ఐక్యవేదిక | 3. గాదె ఇన్నయ్య |
| డి. తెలంగాణ సాధన సమితి | 4. కేఆర్ ఆమోస్ |

సరైన సమాధానాన్ని గుర్తించండి.
1) ఎ–1, బి–3, సి–4, డి–2 2) ఎ–4, బి–3, సి–1, డి–2
3) ఎ–3, బి–4, సి–2, డి–1 4) ఎ–4, బి–1, సి–3, డి–2

**17. తెలంగాణ జాతరలను అవి జరిగే ప్రదేశాలతో జతపరచండి.**

| జాతర | స్థలం |
|---|---|
| ఎ. నాగోబా జాతర | 1. ముత్యం పేట |
| బి. ఏడుపాయల జాతర | 2. కేస్లాపూర్ |
| సి. సమ్మక్క సారక్క జాతర | 3. మేడారం |
| డి. కొండగట్టు అంజన్న జాతర | 4. నాగసాని పల్లె |

1) ఎ–4, బి–3, సి–2, డి–1 2) ఎ–2, బి–4, సి–3, డి–1
3) ఎ–3, బి–2, సి–1, డి–4 4) ఎ–4, బి–1, సి–2, డి–3

**18. ప్రతిపాదన (ఎ) : విద్యార్థులు – తెలంగాణ ఉద్యమం ఎల్లప్పుడూ విడదీయలేనివి**
**కారణం (ఆర్) : 2009, నవంబర్, 28న పోలీసు అధికారులు కేసీఆర్‌ను అరెస్ట్ చేయడానికి కరీంనగర్‌లోని ఉత్తర తెలంగాణ భవనానికి చేరుకున్నారు**
**సరైన సమాధానాన్ని గుర్తించండి.**
1) (ఎ), (ఆర్) రెండూ సరైనవే, (ఆర్)కు (ఎ) సరైన వివరణ
2) (ఎ), (ఆర్) రెండూ సరైనవే, (ఆర్)కు (ఎ) సరైన వివరణ కాదు
3) (ఎ) సరైనది, కానీ (ఆర్) సరైనది కాదు
4) (ఎ) సరైనది కాదు, కానీ (ఆర్) సరైనది

**19. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంతో సంబంధం లేనివారు?**
1) ఆరుట్ల రామచంద్రారెడ్డి
2) చంద్ర రాజేశ్వర రావు
3) కొండా వెంకట రంగారెడ్డి
4) దేవులపల్లి వెంకటేశ్వరరావు

**20. కాకతీయుల కాలంలో భూములు అనేక విభాగాలుగా ఉండేవి. అచ్చుకట్టు భూములు అంటే?**
1) మెట్ట భూములు
2) నీటిపారుదల గల భూములు
3) తోట భూములు
4) మేత భూములు

**21. 1946–1951 మధ్య తెలంగాణ సాయుధ పోరాటం ప్రారంభించిన వ్యక్తిగా ఎవరిని అందరూ గుర్తు పెట్టుకుంటారు?**
1) శాంతి సౌందర్యరాజన్
2) చిట్యాల ఐలమ్మ
3) వారాల పోచమ్మ
4) దేవకి యశోద

**22. కింది ప్రవచనాల్లో సరికానిది ఏది?**
1) డా. బి.ఆర్. అంబేద్కర్ చిన్న రాష్ట్రాల ఆవశ్యకతను సమర్థించారు
2) మాసుమాబేగం 'తెలంగాణ ప్రాంతీయ కమిటీ' మొదటి వైస్ చైర్మన్
3) 1957లో తెలంగాణ మహాసభను స్థాపించారు
4) తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కేఆర్ ఆమోస్

**23. జతపరచండి.**

| కార్యక్రమం | సంస్థ |
|---|---|
| ఎ. తెలంగాణ పోరుయాత్ర | 1. బీజేపీ |
| బి. తెలంగాణ ప్రజాయాత్ర | 2. సీపీఐ |
| సి. తెలంగాణ విద్యార్థి రణభేరి | 3. ఏబీవీపీ |
| డి. తెలంగాణ యుద్ధభేరి | 4. తెలంగాణ సంఘర్షణ సమితి |

1) ఎ–1, బి–2, సి–4, డి–3
2) ఎ–1, బి–2, సి–3, డి–4
3) ఎ–2, బి–1, సి–3, డి–4
4) ఎ–4, బి–3, సి–2, డి–1

**24. కింది వాటిని వరుస క్రమంలో పేర్చండి.**
ఎ. తెలంగాణ ప్రజాఫ్రంట్‌ను గద్దర్ ఏర్పాటు చేశారు
బి. తెలంగాణ ధూంధాం మొదటిసారి కామారెడ్డిలో నిర్వహించారు
సి. భారతీయ కమ్యూనిస్టు పార్టీ జోడే ఘాట్ నుంచి హైదరాబాద్ వరకు 'తెలంగాణ పోరు యాత్ర'ను చేపట్టింది
డి. భారతీయ జనతాపార్టీ హైదరాబాద్ నుంచి భద్రాచలం వరకు పోరుతెలంగాణ కార్యక్రమాన్ని నిర్వహించింది
1) బి, ఎ, సి, డి
2) బి, ఎ, డి, సి
3) ఎ, బి, సి, డి
4) సి, డి, బి, ఎ

**25. జతపరచండి.**

| | |
|---|---|
| ఎ. అంపశయ్య నవీన్ | 1. పంతులమ్మ |
| బి. సంగిశెట్టి శ్రీనివాస్ | 2. వేగుచుక్కలు |
| సి. దేవులపల్లి రామానుజరావు | 3. కాలరేఖలు |
| డి. మాదిరెడ్డి సులోచన | 4. షబ్నవీసు |

1) ఎ–3, బి–4, సి–2, డి–1 2) ఎ–4, బి–3, సి–2, డి–1
3) ఎ–1, బి–2, సి–3, డి–4 4) ఎ–3, బి–4, సి–1, డి–2

గ్రూప్స్ ప్రత్యేకం
తెలంగాణ చరిత్ర

**26. 2002 సం.లో రాష్ట్ర ప్రభుత్వం జీవో నెం. 610 అమలుచేసిన తీరును పరిశీలించడానికి ఏర్పరిచిన కమిషన్ పేరు?**
1) జయభారత్ రెడ్డి కమిషన్
2) జే ఎం గిర్‌గ్లాని కమిషన్
3) కే ఆర్ ఆమోస్ కమిషన్
4) పురుషోత్తమ రావు కమిషన్

**27. పెద్ద మనుషుల ఒప్పందం ప్రకారం కింది శాఖల్లో ఏ రెండింటిని తెలంగాణ వారికి కేటాయించాలి ?**
1) హోం, ఆర్థిక, రెవెన్యూ, విద్య, వాణిజ్యం, పరిశ్రమలు
2) హోం, రెవెన్యూ, పరిశ్రమలు, విద్య, ప్లానింగ్
3) హోం, ఆర్థిక, రెవెన్యూ, ప్లానింగ్, అభివృద్ధి, వాణిజ్యం, పరిశ్రమలు
4) ఆర్థిక, విద్యుచ్ఛక్తి, పరిశ్రమలు, విద్య, రూరల్ డెవలప్‌మెంట్

**28. సరికాని జతను గుర్తించండి.**
1) తెలంగాణ అమరవీరుల రోజు – 1969, మే 17
2) తెలంగాణ నిరసన రోజు – 1969, జూన్ 2
3) తెలంగాణ వంచన రోజు – 1969, ఏప్రిల్ 20
4) తెలంగాణ మహిళా రోజు – 1969, జూన్ 17

**29. ప్రతిపాదన (ఎ) : 1990 నుంచి ప్రబలిన నూతన మార్కెట్ ఆర్థిక వ్యవస్థ ఫలాల వల్ల ఆంధ్రప్రాంతంలోని పాలకవర్గం లాభపడింది.**
**కారణం (ఆర్) : అభివృద్ధి పేరుతో గల లోటుపాట్లు అన్నీ తెలంగాణ ప్రజలు భరించవలసి వచ్చింది**
**సరైన సమాధానాన్ని గుర్తించండి.**
1) (ఎ), (ఆర్) రెండూ సరైనవే, (ఆర్) (ఎ)కు సరైన వివరణ
2) (ఎ), (ఆర్) రెండూ సరైనవే, (ఆర్) (ఎ)కు సరైన వివరణ కాదు
3) (ఎ) సరైనది, కానీ (ఆర్) సరైనది కాదు
4) (ఎ) సరైనది కాదు, కానీ (ఆర్) సరైనది

**30. ఉస్మానియా, కాకతీయ విద్యార్థుల నాయకత్వంలో జరిగిన కింది ఉద్యమాలను కాలానుక్రమంలో అమర్చండి.**
ఎ. తెలంగాణ విద్యార్థి గర్జన
బి. చలో అసెంబ్లీ
సి. తెలంగాణ విద్యార్థి మహాగర్జన
డి. కాకతీయ యూనివర్సిటీ విద్యార్థులు నిర్వహించిన 'విద్యార్థుల పొలికేక'
1) ఎ, బి, సి, డి 2) బి, ఎ, డి, సి
3) సి, బి, ఎ, డి 4) సి, డి, బి, ఎ

**31. 1961, జూన్‌లో ఆంధ్రప్రదేశ్ శాసనసభలో చేసిన కింది ప్రవచనాల్లో సరికానిది గుర్తించండి.**
1) తెలంగాణ ప్రజలకు కావలసిన ముఖ్య అవసరాలను తీర్చడానికి ప్రభుత్వం ఎంత తొందరగా చర్యలు తీసుకుంటే అంత తొందరగా, తెలంగాణ, ఆంధ్ర ఉభయ ప్రాంతాల మధ్య (ఎమోషనల్ ఇంటిగ్రేషన్) భావనాత్మక ఏకీకరణ రావడానికి అవకాశం ఉంటుంది – పీవీ నరసింహా రావు
2) తెలంగాణకు ఉన్న సెక్యూరిటీస్, రెవెన్యూ మిగులును ఆంధ్రప్రాంతంలో ఖర్చు పెట్టారు. తెలంగాణ డబ్బు, తెలంగాణలో నాలుగైదు కోట్లు అదనంగా ఖర్చు పెట్టి ఉంటే తెలంగాణ బాగా అభివృద్ధి చెంది ఉండేది – పి. సుందరయ్య
3) విశాలాంధ్ర ఏర్పడి 5 సంవత్సరాలు అవుతుంది. కానీ ఎమోషనల్ ఇంటిగ్రేషన్ జరగలేదు. దీనికి సంజీవరెడ్డి అవలంబించిన విధానాలే ముఖ్యకారణం – రావి నారాయణరెడ్డి
4) తెలంగాణ డబ్బు అపహరించాలనే ఉద్దేశం ఎవరికీ లేదు. సమస్యను ఏ విధంగా పరిష్కరించాలనే ఆలోచిస్తున్నాం – నీలం సంజీవరెడ్డి

**32. కింది వాటిని జతపరచండి.**

| | |
|---|---|
| ఎ. వికార్–ఉల్–ఉమ్రా | 1. పురాన హవేలీ |
| బి. కమాల్ ఖాన్ | 2. ఫలక్ నుమా ప్యాలెస్ |
| సి. సాలార్‌జంగ్ –1 | 3. దివాన్ దేవిడి |
| డి. మహబూబ్ అలీఖాన్ | 4. కింగ్ కోఠి |

సరైన సమాధానాన్ని గుర్తించండి
1) ఎ–4, బి–2, సి–3, డి–1
2) ఎ–2, బి–4, సి–3, డి–1
3) ఎ–4, బి–2, సి–1, డి–3
4) ఎ–3, బి–4, సి–1, డి–2

**33. కింది నిజాంపాలనలోని అధికారులను, వారి అధికారాలను జతపరచండి.**

| | |
|---|---|
| ఎ. దేశ్‌ముఖ్‌లు | 1. రెవెన్యూ కాంట్రాక్టర్ |
| బి. సర్‌బస్తేదార్లు | 2. రెవెన్యూ కలెక్టర్ |
| సి. సదర్–ఉస్–సుదుర్ | 3. సివిల్, క్రిమినల్ పరిపాలన |
| డి. ఖాజీ – ఎ– సుబాహ్ | 4. ధర్మకర్తృత్వపు శాఖ |

సరైన సమాధానాన్ని గుర్తించండి.
1) ఎ–2, బి–1, సి–4, డి–3
2) ఎ–2, బి–3, సి–1, డి–4
3) ఎ–2, బి–3, సి–4, డి–1
4) ఎ–1, బి–2, సి–3, డి–4

**34. కింది ప్రవచనాల్లో తెలంగాణలో భూదాన్ ఉద్యమానికి సంబంధించి సరికానిది ?**
1) భూదాన్ ఉద్యమం ద్వారా సేకరించిన భూమిని దానం చేసేందుకు 'భూదాన్ యజ్ఞ సమితి' అనే సంస్థను స్థాపించి ఉమ్మెత్తుల కేశవరావును కన్వీనర్‌గా నియమించారు
2) వినోబాభావే రెండో భూదాన్ ఉద్యమ యాత్ర ఖమ్మం జిల్లా రామన్నగూడెం నుంచి 1954లో ప్రారంభించారు
3) భూదాన్ ఉద్యమానికి మద్దతుగా 1956, ఫిబ్రవరి 6న విద్యార్థులు ఊరేగింపును నిర్వహించి వి.వి. కాలేజీ ఆవరణలో బహిరంగ సభను నిర్వహించారు
4) ఈ ఉద్యమాన్ని ఆచార్య వినోబాభావే ప్రారంభించాడు. 1951, ఏప్రిల్ 15న ఆయన శివరాంపల్లి నుంచి తెలంగాణ పర్యటన ప్రారంభించాడు

**35. కింది రచయితలను వారి రచనలతో జతపరచండి.**

| | |
|---|---|
| ఎ. అల్లం నారాయణ | 1. తెలంగాణ జైత్రయాత్ర |
| బి. ఘంటా చక్రపాణి | 2. ప్రాణహిత |
| సి. ఎస్. గోపి | 3. సలాం హైదరాబాద్ |
| డి. పి. లోకేశ్వర్ | 4. తంగేడుపూలు |

1) ఎ–2, బి–3, సి–1, డి–4
2) ఎ–4, బి–2, సి–3, డి–1
3) ఎ–1, బి–3, సి–4, డి–2
4) ఎ–2, బి–1, సి–4, డి–3

**జవాబులు**

| | | |
|---|---|---|
| 16.2 | 17.2 | 18.2 |
| 19.3 | 20.2 | 21.2 |
| 22.3 | 23.2 | 24.1 |
| 25.1 | 26.2 | 27.3 |
| 28.3 | 29.2 | 30.4 |
| 31.4 | 32.2 | 33.1 |
| 34.2 | 35.4 | |

డా.మంతెన రవికుమార్
విషయనిపుణులు
ఆలూర్,నిజామాబాద్

